## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 112

# ధన్యకరమైన నిశ్చయత

## (Blessed Assurance)

1 యోహాను 5:13, "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను".

పరిశుద్ధాత్మ యొక్క ఋజువు ఏమనగా అది నీవు వాక్యమును స్వీకరించినప్పుడే, ఏదో ఒక పద్ధతికాదు, కాని ఒక తేటయైన గ్రహింపుయైయున్నది. వాక్యము తేటగాయున్నదని, దానిని గ్రహించియున్నావని, నీవు ఎలా తెలుసుకొంటావు? దానికై అది సత్యమని ఋజువు చేయబడుటను గమనించుము. "మంచిది", నీవంటావు, "అది ఇది చేయుటను మరియు అది చేయుటను నేను చూస్తాను". ఓ, అవును, కలుపుమొక్కలును ఆరీతిగానే జీవిస్తాయి. కాని అది తప్పక పూర్తి వాక్యమై యుండాలి. వధువుగా యుండుటకు, నీవు ఆయనలో భాగమైయుండాలి. ఆయన వాక్యమైయున్నాడు. చూడండి? మరియు అది ఆయనలో ఏ భాగమైయున్నది? అది ఆయన వధువును పిలిచినపుడు, ఆ దినము కొరకు వాగ్దానము చేయబడిన వాక్యమైయున్నది. దానిలో భాగముగా యుందుము. నీకు అది అర్థమైనదా? ఇప్పుడు, దానిని తప్పిపోవద్దు. (1)

ఇక్కడ ఇంకా, ఎవరైననూ పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును పొందనివారు యున్నారా? ఇప్పుడు నీవంటావు, "బ్రెన్హాం సోదరుడా, నేను నీకు చెపుతాను, ఒకసారి నేను కేకలు వేసియున్నాను. "అది చాలా మంచిది". ఒకసారి నేను భాషలతో మాట్లాడి యున్నాను". అది కూడా చాలామంచిది. కాని ఇంకనూ నేను మాట్లాడుచున్నది దానిని గూర్చికాదు. నీవు భాషలతో మాట్లాడి మరియు కేకలువేసి, వాక్యమును కాదనగలవు? ఆయన వాక్యమును నమ్ముటయే పరిశుద్ధాత్మ యొక్క ఋజువై యున్నది. నీవు వాక్యమును స్వీకరించినట్లైతే, ప్రతియుగములో అది ఎల్లప్పుడును అలాగునే యుండియున్నది. ఆత్మయొక్క ఫలముల విషయములలోనికి వచ్చినపుడు, ఆ యాజకులు యేసును అధికమించి యున్నారు; దీనత్వము, సమాధానము, దయాళుత్వము, సాత్వికము, ఆయన వారి సంఘములను చీల్చివేసి,

పైకి తన్నివేసి యున్నాడు; మరియు ప్రజలను చీల్చివేసి యున్నాడు, మరియు వారిని "గడ్డిలోయున్న పాములమని", మరియు సమస్తమైన వాటితో పిలిచి యున్నాడు (మత్తయి 21:12-13; మత్తయి 23:29-34), చూడండి? అయితే ఆయన వాక్యమై యున్నాడు. ఆయన వాక్యమైయున్నాడు. అది అంతే; దేవునిని నమ్ముము. దేవుడు వాక్యమైయున్నాడు. దానిని నమ్ముము, (2)

నీవు నిజమైన విత్తనానివైయున్నట్లైతే, నీవు వాక్యమును వింటావు (యోహాను 8:4-7) ఆత్మ నిన్ను క్రీస్తుయొక్క శరీరములోనికి బాప్తిస్మము ఇస్తుంది (1 కొరింథీ 12:13), నిన్ను నింపుచూ నిన్ను శక్తివంతుడిగా చేస్తుంది, మరియు నీవు నీ దినముకొరకైన నీ యుగము కొరకైన వాక్యమును స్వీకరిస్తావు. వాక్యము నీకు బయలు పర్చబడినపుడు నిజమైన ఋజువు. ఎంతతేటగా మారుతుందో చూడు? మరలా, గమనించండి, యేసు రాజసంతానమై యున్నాడు. ఆయన ఒక మానవ శరీరములో జీవించియున్నాడు. ఆత్మ ఆయనను పిలిచి నపుడు (వాక్యము ప్రత్యక్షపర్చిన తలంపు), ఆయన యొర్దానుకు వెళ్ళి నీళ్ళలో బాప్తిస్మము పొందాడు. (యోహాను 1:29-34), వాక్యమునకు విధేయత చూపిన తరువాత, పరిశుద్ధాత్ముడు ఆయన మీదకు వచ్చియున్నాడు మరియు ఆ స్వరము ఇలా చెప్పినది, "ఈయన ప్రియకుమారుడు, ఈయన మాట వినుడి". "ఈయన నా కుమారుడుగా మారి యున్నాడు", అని ఆ స్వరము చెప్పలేదు. యేసు కుమారుడైయున్నాడు. వారందరి ముందు పరిశుద్ధాత్ముడు ఆయనను ఒక స్థానములో యుంచియున్నాడు. అప్పుడు ఆలాగు నింపబడిన తరువాత పెంతికొస్తునొద్ద మరియు ఎన్నడైనా ఆ తరువాత అదే నమూనా పట్టుకొనియుంది), ఆయన ఆ దినముకొరకైన, దేవునినుండి సంపూర్ణమైన దైవప్రత్యక్షతను పొంది, ఆయన ముందుకు వెళ్ళి దేవుని శక్తిని ప్రదర్శించియున్నాడు.

ఇప్పుడు మేము దానిని ఎడతెగకుండా చెప్పుచున్నాము, అదేమనగా ఒక విశ్వాసి పరిశుద్ధాత్మతో బాప్తిస్మమును పొందియున్నాడనుటకు ఋజువు ఏమనగా, అతడు జీవించుచున్నయుగములో ఆ యుగమునకు ఇయ్యబడిన వాక్యమును స్వీకరించుటయే. (3) ఒక ఆత్మలో నింపబడిన విశ్వాసియొక్క ఋజువు ఏమనగా సత్యమును (వాక్యమును) ఉత్పత్తిచేయుటకాదు, కాని సత్యమును స్వీకరించుటయే

(వాక్యమును), మరియు దానిని నమ్మి దానికి లోబడుటయే (అ?కా? 5:32). (4) ఆయన వాక్యము ఎక్కడ యున్నదో దానిపై అది ఆధారపడియున్నది. మోషే ఆయన వాక్యమును కలిగియుండెను. ఫరో ఈటెలను కలిగియుండెను. కానీ మోషే వాక్యమును కలిగియుండెను.

అతనికి అవసరమైనదంతయూ, వాక్యమైయున్నది. ఈ దినమున నీకు అవసరమైన దంతయూ అదియే. ఏదో ఒక సంఘమునుండి నిర్ధారించబడిన నియామక పత్రములు కావు. నిన్ను బలపరచుటకు ఒక సంఘశాఖ నీకు అవసరము లేదు. దానితో ఎత్తబడుటను తీసుకొనుటకు నీకు వాక్యము అవసరమైయున్నది. నీకు ఏ నియామక పత్రములు అవసరములేదు. నీవు వాక్యమును అంగీకరించవలసి యున్నది, అదే దానిని చేస్తుంది!.

వైద్యుని యొక్క మాటలు నీకు అవసరములేదు. అతడు చేయగలిగినదంతయూ అతడు చేసియున్నాడని వైద్యుడు చెప్పినట్లైతే, అతడు చేయగలిగేది అంతమట్టుకే. నీకు క్యాన్సర్, కణితి యున్నదని, నీవు గ్రుడ్డివాడవు కాబోవుచున్నావని అతడు చెప్పినట్లైతే, నీవు చెవిటివాడవని, మూగవాడవని చెప్పినను, అది ఏమైయున్నప్పటికి, అది లెక్కకాదు. నీవు 'ఆ వాక్యమును, అదిగో ఆ మండే పొదయొక్క వాగ్దానమునకు తీసుకొని వెళ్ళగలిగినట్లైతే, ఆమెన్, ఏదో సంభవించబోవుచున్నది! దేవుడు ఆయన వాక్యము అలాగున యుండునని ఋజువు చేస్తాడు. అది సరియైన నేలపై పడిన ప్రతిసారి, అదే నీకు అవసరమైయున్నది. ఆయన యొక్క వాక్యము. ఆయన దానిని ఋజువు చేస్తాడు. ఆయన దానిని నిలబెట్టుకొంటాడు. అది సత్యమై యున్నదని నీవు నిశ్చయముగా విశ్రమించవచ్చును. (5)

నేను కొన్ని సంఘములకు వెళ్ళియున్నాను, నీవు మొదటిరోజు అక్కడ యున్నప్పుడు, వారు నిన్ను సమీపిస్తారు. "మా సంఘములో చేరండి అని అంటారు. నీవు దానిని చేయక ఎ పోయినట్లైతే, నీకు ఇక స్వాగతము లేదు". చూడండి? అది ఒక వత్తిడి చేయబడిన కార్యము. అది నీపై వత్తిడిచేయబడినది. చూడండి, మరియు అది బబులోనుయై యున్నది. కాని క్రీస్తులో, నీవు ఎన్నిక ద్వారా లోనికి వస్తావు; వత్తిడి ద్వారాకాదు, నీ హృదయము నిన్ను లోనికి లాగుతుంది. (6)

పౌలు అక్కడ మాట్లాడుచున్నాడు, అన్నాడు, "మనము పూర్వము, ఒకప్పుడు, గతకాలములో, "మనము పాపములో మరియు అపరాధములలో చనిపోయి యున్నాము, దేవుడు మనలను బ్రతికించియున్నాడు. సజీవముగా చేసియున్నాడు" (ఎఫెసీ 2:1-7). ఇప్పుడు, చూడండి, ఏదైనను బ్రతికించబడుటకు ముందు, అక్కడ తప్పక బ్రతికింప బడవలసినది ఏదో అక్కడ యుండవలసియున్నది. అది సత్యము.

కాబట్టి, మీరు చూడండి, నీవు దేవునియొక్క ముందు జ్ఞానములో యుండి యున్నట్లైతే, (రోమా 8:28-30), తరువాత నీవు దేవునిలో ఒక భాగమవు చున్నావు. మరియు నీవు ఒక దేవునియొక్క కుమారుడిగా లేక దేవునియొక్క ఒక కుమార్తెగా యుండుటకు ఒకేమార్గము, నీవు దేవునిలో ఒక భాగమై యుండవలసి యున్నావు, మరియు దేవుడు నీవు లేకుండా పూర్తి చేయబడడు (మత్తయి 13:37-39, లూకా 8:11). అలాగున యుండవలసియున్నది. "అది సత్యము, కారణము అక్కడ ఒకే ఒక నిత్యజీవపు మూలము యున్నది, మరియు అది దేవుడై యున్నాడు (కీర్తన 36:9), మరియు ఆయన మాత్రమే నిత్యజీవమును కలిగియున్నాడు. చూడండి? ఇప్పుడు, నీవు ఆయనలో ఒక భాగమైయున్నావు, ఎంతమట్టుకనగా, ఆదిలో నీవు ఆయన యొక్క ఆలోచనలో నీవు ఒక గుణలక్షణమై యున్నావు. మరియు అందుచేత, ఆయన ఆదిలో నిన్ను గూర్చి తలంచియున్నందున, అది నిన్ను ఆయనవైపు చిన్నగా లాగు నట్లు చేయుచున్నది. అదే బ్రతికించబడవలసియున్నది. వారిలో కొందరు ఎన్నడూ బ్రతికించబడరు, వారు దానిని కలిగిలేరు, అది అంతే.

సరిగ్గా నీవు గోధుమగింజను నేలలో వేసినట్లుగా యున్నది... అది ఎల్లప్పుడు ఎంత చక్కగా యుండినను, అదిదానిలో జీవపు అంకురమును కలిగి యుండని యెడల, అది ఎన్నడూ బ్రతికించబడదు. అయితే మొదటగా అక్కడ జీవపు అంకురము అది కలిగియుందు వలెను. (7)

ఇప్పుడు దానిని గూర్చి ఆలోచించుచుండగా, కొంచెము ప్రార్థించండి, చెప్పండి, అది నీ సొంత హృదయములో యున్నది. చూడండి, ఏదో నిన్ను లాగుచున్నట్లు భావించి నట్లైతే, నీ హృదయము ఝల్లుమనునట్లు చేసినట్లైతే, అది అదేయై యున్నది. అది ఆ గుణ లక్షణమే, దానికై అది ప్రకటించుకొనుటకు ప్రయత్నము చేయుచున్నది. (1)

నీవు ఎంత పాపములో దిగజారిపోయినప్పటికీ లెక్కకాదు. నీవు ఏమిచేసినప్పటికి, లెక్కకాదు, అది దానితో చేయునది ఒక్కటికూడా లేదు. నీవు ఆనవాలును అన్వయించుము, (నిర్గమ 12:13). అది నీ కొరకైయున్నది. నీ హృదయములో ఏదో నిన్ను లాగుచున్నట్లు నీవు భావించునట్లైతే, అది నీ కొరకై అయి వున్నది. నీవు ఆనవాలును అన్వయించుము. (8)

ఒ నిజమైన, యదార్థమైన క్రైస్తవుడు, అదిగో ఆది నుండి ఆత్మ బలపరచిన (అది వాక్యమై యున్నది), ఆ లోపల మనిషితో పొందికగా వుంటాడు. నీలోని సమస్తము యొక్క సంపూర్ణ ఆయన యై యున్నట్లుగా (కొలస్సీ 29-15), అదిగో ఆ వెనుక కల్వరితో నీవు ఆయనతో వుండి యున్నావు. (రోమా 6:6).

నీవు ఇక్కడ వుంటావని ఆయన ముందే ఎరిగియున్నాడు. ఏమి సంభవిస్తుందో ఆయన కేవలము ప్రసారము చేసియున్నాడు. మరియు నీవు ఆయనలో యుండి యున్నావు!! నీవు ఆయనతో చనిపోయి యున్నావు. నీవు నీయొక్క గర్వమునకు చనిపోయి యున్నావు, నీ యొక్క పేషన్కు చనిపోయి యున్నావు, నీవు లోకమునకు చనిపోయి యున్నావు, నీవు కల్వరిలో ఆయనతో పాటు చనిపోయి యున్నావు, మరియు ఆయన మూడవదినము తిరిగి లేచియున్నాడు. నీవు దానిని అంగీకరించిన కారణమున ఇప్పుడు నీవు పరలోకపు స్థలములలో క్రీస్తుతో కూడా కూర్చుని యున్నావు (ఎఫెసీ 2:4,7). హల్లెలూయా!

నీవు అక్కడే యున్నావు. అది ఆ లోపల మనిషియై యున్నాడు. ఆ లోపల మనిషి వాక్యము సత్యమై యున్నదని గురుతులు పెడతాడు. ఏది ఏమైనప్పటికీ వాక్యముతోనే అతడు వ్రేలాడుతాడు. నీవు దానికి సహాయపడలేవు. ఎన్నో సంవత్సరముల క్రితం నేను . దానిని నేర్చుకొనియున్నాను. (9)

ఇప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క ఋజువును నీవు కోరినట్లైతే, అది అక్కడే యున్నది. నీయొక్క ఆత్మ దేవుని వాక్యముతో ప్రతి సందర్భములో పొందికగా వున్నప్పుడు, నీవు ఆలోచనా పరునియొక్క వడపోత సాధనముగా నీ జీవమును లాగుకొనియున్నావని అది చూపుచున్నది, దేవుని యొక్క వడపోత సాధనము.

అది చూపునది ఏమనగా నీలోపల ముందుగా నిర్ణయించబడిన విత్తనము వున్నదని, అది నిన్ను దేవుని కొరకు ఆకలిగొనినవానిగా చేయుచున్నదని అది చూపుచున్నది. (మత్తయి 5:6). "తండ్రి చేత విమోచించబడుట కొరకు నాకు అనుగ్రహించబడినవారందరు, వారు నాతో కల్వరిలో చనిపోయియున్నారు, వారు పునరుత్థానములో నాతో తిరిగి లేచి యున్నారు. ఆయన నాకు అనుగ్రహించిన వారందరూ, నా యొద్దకు వత్తురు (యోహాను 6:37,38) వారు శరీరములో వుంచబడతారు (1 కొరింథీ 12:12-14). అక్కడ కాలు అయినా చేయి అయినా, ముక్కు అయినా, నోరు అయినా, అది ఏమియై యున్నప్పటికీ వారు అక్కడ యుంచబడతారు. మరియు వారు వారియొక్క ఋతువులలో నా యొద్దకు వస్తారు". (10)

దయ్యము నిన్ను గుద్దుతాడు. వాడు నీకు చెప్పవలసినవన్నీ చెబుతాడు, నిన్ను నిందిస్తాడు, మరియు నీవు అది కాదని ఆలోచించుటకు ప్రయత్నము చేయునట్లుగా చేస్తాడు. అయితే నీవు వాడి మాట వినవద్దు.

ఇప్పుడు, నీవు మరణములో నుండి జీవములోనికి దాటియున్నావు. (యోహాను 5:24-1; యోహాను 3:14), నీకు తెలుసు ఒకప్పుడు నీవు ప్రేమించిన కార్యములను, నీవు ఇక ఎంతమాత్రమును ప్రేమించలేవు. దేవునియొక్క ప్రతిమాటను నీవు నమ్మి యున్నావని నీవు ఎరుగుదువు. దేవుడు తిన్నగా మన మధ్యనే పనిచేయుటను నీవు చూసియున్నావు. (11)

ఆయన ఈ దినమున ఏమి వాగ్దానము చేసియున్నాడో, ఈ యుగము యొక్క విశ్వాసులు దీనిని నమ్మవలసియున్నది. వారు రక్షించబడుటకు, తిన్నగా వారు ఓడలోనికి వచ్చినట్లుగానే. (1 పేతురు 3:20-22), రక్షించబడుటకు ఐగుప్తు నుండి బయటకు వెళ్ళుముబీ రక్షించబడుటకు వారు ఇప్పుడు క్రీస్తులోనికి, వాక్యపు వర్తమానములోనికి వచ్చి యున్నారు, అదే ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకేరీతిగా యున్నాడు. నీవు దానిలోనికి ఎలా ప్రవేశించగలవు? బాప్తిస్మము ద్వారానా! ఏ బాప్తిస్మము, నీరా? పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా! "ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరము లోనికి బాప్తిస్మమును పొందియున్నాము (1 కొరింథీ 12:13, ఎఫెసీ 4:4-6). (12)

అన్నియుగములలో చేసియున్నట్లుగానే, సరిగ్గా ఆ యుగములో ఆయన చేసి యున్నాడు. ఆయన సరిగ్గా వాగ్దానము చేసియున్నట్లుగానే. దేవుడు దేనిని వాగ్దానము చేయును. నమ్మినవారందరూ, ఆ యుగములో వర్తమానమును నమ్మిన వారందరు, లోనికి వచ్చి రక్షించబడ్డారు. ఆలాగుననే ఈ యుగములోను జరుగుతుంది. వర్తమానికుని నమ్మని వారందరూ, నశించిపోయిరి.

మరియు ఈ దినమున వాక్యమును నిజముగా నమ్మినవారందరు, బయటకు తీసుకొని పోబడతారు. వాక్యమును నమ్మనివారందరు, లోకముతో నశించిపోతారు, కారణము వారు లోకసంబంధులు, మరియు లోకములో యున్న సమస్తము లోకముతో నశించిపోవలసి యున్నది (మార్కు 16:16), మరియు దేవునిలో రక్షించబడిన వారందరు, తప్పక దేవునిలో యుంటారు, మరియు వారు నశించరు. "నేను వారికి నిత్యజీవమునిస్తాను, మరియు అంత్యదినమున వారిని లేపుదును". ఇప్పుడు, దానిని ఎరుగుట ఒక విశ్వాసికి ఎలాటి ఆదరణమైయున్నది, నీవు క్రీస్తులో యున్నప్పుడు, సరిగ్గా దేవుడు తన వాక్యమును నిలబెట్టుకొన్నంత నిశ్చయముగా లోకము నశించిపోతుంది. ఆయన తన వాక్యమును నిలబెట్టుకొంటాడు. తన ప్రజలను లేపి రక్షిస్తాడు. ఆయన దానిని ఋజువు చేస్తాడు. (5) ఇప్పుడు, ఏ నిర్ణీతమైన ఋజువు లేదు. చూడండి? నీవంటావు, "బ్రెన్హాం సోదరుడా", నేను నా మనస్సులో దానిని సృశిస్తాను, నీవు చూడు, "నేను ఎలా తెలుసుకొంటాను?"

చూడు, ఇదివరకు నీవు ఏమై యున్నావు, మరియు ఇప్పుడు నీవు ఏమైయున్నావు? ఆరీతిగానే నీవు దానిని తెలుసుకొంటావు. చూడండి? ఆనవాలు అన్వయించ బడక మునుపు నీవు ఏమైయుండినావు? (నిర్గమ 12:13). అది అన్వయించబడిన తరువాత నీవు ఏమై యున్నావు? ఇది వరకు నీ కోరికలు ఎలాయున్నాయి, తరువాత నీ కోరికలు ఎలా యున్నాయి? అప్పుడు ఆనవాలు అన్వయించబడినదో లేదో నీవు గుర్తిస్తావు. ఈ ఇతర సంగతులన్నియూ వాతంటత అవే దానితో వెళ్ళిపోతాయి. (13)

ఇశ్రాయేలు బయటకు వచ్చుచున్నారు, సరిగ్గా ఈ దినమునయున్న ఒక గురుతువలె వారి యొక్క నిర్గమనములో ఇశ్రాయేలు ఏమికలిగియున్నారో గమనించుము.

వారు కలిగియున్న మొదటి కార్యము, ఆ ఘడియ సమీపమైయున్నదని వారు క్షుణ్ణముగా గుర్తించిరి, ఒక ప్రవక్త వర్తమానముతో యుండెను. మోషే వర్తమానముతో వారి యొద్దకు వచ్చెను. దేవుని యొక్క వాక్యము మోషేతో యుండెను. (నిర్గ 19:20)

తరువాత విషయము, మోషే గుర్తించబడవలసియున్నది. మరియు అతడు ఒక అగ్నిస్థంభము ద్వారా గుర్తించబడెను. దేవుడు అతనిని పంపిన పనిని అది గుర్తింపచేసినది. మరియు ఆ తెగుళ్ళను సహితము సృజించుటకు (తె॥తే॥దారుడు) మరియు వాటిని భూమిమీదికి తెచ్చుటకు, మోషే దేవుని యొక్క వాక్యమును కలిగియుండెను (నిర్గ 34:27 – 35).

మరియు రక్తము ద్వారా దేవుడు వారికిచ్చిన ఋజువు, మరణపుకాలమును వారు దాటిపోయి యున్నారని, అది నిశ్చయతయై యుండెను (నిర్గమ 12వ అధ్యాయము), ఈ దినమున అదే సంభవించియున్నది, అదే కార్యము. దేవుని యొక్క వాక్యము

మన యొద్దకు తేబడియున్నది; అగ్నిస్తంభము మనమధ్య యున్నది, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని, “నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని”, మరియు మన హృదయములపై పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము యొక్క ఋజువుతో, మనయొక్క ప్రేమను దేవునితో యుంచి, యేసుక్రీస్తును గుర్తింపచేయు చున్నది (రోమా 5:3–5), మరలా నిర్గమనము ముందుకు కొనసాగు చున్నది.

ఏ దయ్యము, ఏ రోగము, ఏ మరణము, ఏ దుఃఖము లేక మరిఏదైనను, నీవు ఆ యొక్క ఆనవాలును పట్టుకొని యున్నంతవరకు ఏదియు నిన్ను బాధింప జాలదు. ఆమెన్. నీ యొక్క మార్పులేని విశ్వాసము, దానిని రక్తనాళములు కొట్టుకొనునట్లు చేస్తుంది; మరియు అది యేసుక్రీస్తు యొక్క పోలికను నిర్మిస్తుంది, ఈ దినమున నీవు నడుచుచున్న పోలిక అదే. “మరియు నేను ఆనవాలును చూసినపుడు, నేను మిమ్ములను దాటిపోయెదను”. అది ఒక గురుతై యున్నది. అది వెల చెల్లించబడినట్లుగా ఒక గురుతుయైయున్నది. యేసు వెలను చెల్లించి యున్నాడు, మరియు నీవు దానిని ఆయన నుండి పొందియున్నావు. నీ చేతులలో

ఆనవాలును పట్టుకొని, నీవు పునరుత్థానము యొక్క నిశ్చయతను కలిగియున్నావు. నీకు అవసరమైయున్న సమస్తము కొరకు, ఈ ప్రయాణములో నీవు నిశ్చయతను కలిగి యున్నావు, ఆయన కల్వరిలో శ్రమననుభవించినందున ఆ ఆనవాలులో నీకు సమస్తము సిద్ధము చేయబడియున్నది, అక్కడ ఆయన నీమీద యుంచబడిన ప్రతి శాపమును ఎదుర్కొని యున్నాడు. ఆనవాలు సమాధానమును గూర్చి మాట్లాడుచున్నది. ఆమెన్.

అక్కడ ఏ దయ్యము దానిముందు నిలబడలేదు. ఏదియు దానిముందు నిలబడలేదు. ఏలయనగా దేవుడు దానిని అంగీకరించియున్నాడు. మరియు నీవు నీ చేతులలో ఆ ఆనవాలును పట్టుకొనియున్నావు, వెల చెల్లించబడియున్నదని, ఓ, సరియైన ఆనవాలు. (14)

ఒక సహోదరి దేవునియొక్క ప్రవక్తతో చెప్పినది: "నేను ఎన్నో పొరపాట్లను చేయుచున్నాను, మరియు నేను ఎన్నోసార్లు తప్పిపోయాను".

ఆయన ఆమెకు జవాబిచ్చాడు: ఆ కారణమును బట్టియే క్రీస్తు చనిపోవలసి యుండెను, దానినిబట్టి నీవు, నీయొక్క పొరపాట్లు, నీకు లెక్కించబడవు. చూశారా? ఆయన నీ యున్న ఆశ ఆయనను సేవించుటయే. పొరపాట్లను తీసుకొనెను. నీ యొక్క హృదయములో (సహెూదరి "అవును" అని చెప్పినది). మంచిది. నీవు ఆయనను సేవించునట్లుగా, ఆ కారణము కొరకే ఆయన చనిపోయి యున్నాడు. చూడండి? నీ పొరపాట్లు చూడబడలేదు, నీకు అవి నియమించబడలేదు, (కొలస్సీ 2:13-15), చూడండి? ఆయన నీయొక్క ప్రాయశ్చిత్తమై యున్నాడు. చూడండి? ఆయన నీకొరకు పాపపరిహారార్థబలియై యున్నాడు. నీ పాపములు తెలియబడవు, మర్చిపోబడినవి, నీకు ఏ పొరపాటు లేదు, తె॥త॥ దారుడు దేవునిముందు నీవు పాపివి కాదు (కీర్తనలు 31:1-2), క్రీస్తు నీ యొక్క పాపములను తీసుకొనియున్నాడు, మరియు ఆయన నీవుగా మారాడు. కారణము, నీ ఆశ ఆయనను సేవించుటయే (హెబ్రీ 10:1-2),

(సహోదరి చెప్పినది, "అయితే నేను నాయొక్క అడుగులు ముందుకు వేయుటకు, నేను ఎన్నడూ పరిశుద్ధాత్మతో నింపబడియున్న అనుభవమును కలిగి యుండలేదు")

మంచిది. సాధారణముగా దీనిని గమనించండి, ఒక మానవుడు పాపములో జన్మించియున్నాడు, అతిక్రమములో రూపుదిద్దబడి యున్నాడు, అబద్ధము లాడుచు లోకము లోనికి వచ్చియున్నాడు. అది ఒక మనిషియొక్క స్వభావమై యున్నది. అది నీ స్వభావమై యున్నది (రోమా 3:9-26). అది ఇప్పుడు మారి యున్నది. అయితే దానిని ఏది మార్చి యున్నది? ("క్రీస్తు"). అక్కడే నీవు వున్నావు సహోదరి, చూడు? అది అంతే. (15) గొర్రెపిల్ల అక్కడ యుండి ఆయన యొక్క మధ్యవర్తిత్వపు పనిని చేయుచున్నాడు,

ఏలయనగా, జగత్తుపునాదికి ముందే గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథములో పేరు వ్రాయబడిన చివరి ఆత్మలోనికి వచ్చువరకు, ఆయన ప్రజల కొరకు రక్తము కార్చుచుండెను (ప్రకటన 5, ప్రకటన 13:8), అక్కడ వారిలో అనేకమంది అక్కడయుంటారు, మరియు అది అంతే. అది అంతే, ఇతరులు కనీసము లోనికి వచ్చుటకు ఇష్టపడరు, లోనికి వచ్చే ఆశ వారికి లేదు (16)

మంచిది. ఒక తల్లి బిడ్డకు జన్మను ఇచ్చుచుండగా, ఆమె దానిని ఎరుగకుండనే ఇచ్చుచున్నది. నీవు ఊహించగలవా? దానిని ఎరుగకుండా ఆమె స్పృహలేని స్థితిలోనికి వెళ్ళిపోతుంది. అలాగుననే దానిని ఎరుగకుండానే నీవు పరిశుద్ధాత్మను పొందుతావు. ఏదో నీలో అక్కడ సంభవిస్తుంది. చూడండి? అక్కడ ఏదో నిన్ను మార్చివేయుచున్నది. నీయొక్క పూర్తి పద్ధతి, నీయొక్క పూర్తి ఆత్మ సంబంధమైన పద్ధతి, క్రొత్తగా తిరిగి తయారు చేయబడినది, మరియు నీవు ఒక నూతనసృష్టిగా మారావు, బైబిలు దానిని ఉంచినట్లుగా, క్రీస్తులో ఒక నూతనసృష్టిగా నీవు తయారుచేయ బడ్డావు (2 కొరింథీ 5:17; గలతీ 6:15). నీవు దానినిఎరిగి యుందువు.

Reference:

[1] "Future Home". (64-0802), par. 195-197, 504..

2. "Who Do You Say This Is" (64-1227), par. 218.

3."Smyrnaean Church Age" CAB pg. 154.

[4] "Pergamean Church Age" CAB pg. 165.

[5] "Priving His Word (64-0816), par, 105-107, 94-95.

[6] "God's Only Provided Place Of Worship", (65-1128 M), par. 205.

[7] "Lean Not Unto Provided Place of Worship", (65-0120, par. 16-18.

[8] "Token" (63-0901M). par. 316.

[9] "And Knoweth It Not", (65-0815). par"". 181-183.

[10] "A Thinking Man's Filter" (65-0822E), par. 122-126.

[11] "Does God Ever Change His Mind About His Word". (65-0418M), par. 5-6.

[12] "God's Chosen Place of Worship" (65-0220), par. 91-92.

[13] "Desperations" (63-0901E), par. 18.

[14] "The Token" (63-1128E), par. 89-93, 61-63.

[15] "Private Interview (64-0705X), par. E-3-4.

[16] The Third Seal (63-0320), par. 34, [17] "Questions & Answers (64-0823E), par. 95.

Spiritual Building - Stone No.9 (2014) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D- | 75328 Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. | (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalll
(P.O) Kuntamukkala, (Via) Mylavaram. Krishna Dist,
A.P., Pin-521 230."""Cell : 9603351718

(First Print: August 2015 1000 copies)